నిమజ్జనానికి సర్వం సిద్ధం

- నీలగిరిలో 720 గణపతి విగ్రహాలు
- 9 ఫీట్ల లోపు విగ్రహాలు వల్లభరావు చెరువులో..
- అంతకంటే ఎత్తున్న విగ్రహాలు 14వ మైలు వద్ద
- 1వ నంబర్ విగ్రహం వద్ద పూజలు చేసి శోభాయాత్ర ప్రారంభించనున్న మంత్రి కోమటిరెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి



నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని వల్లభరావు చెరువు వద్ద ఏర్పాటు చేసిన క్రేను



హైదరాబాద్ పోలీస్ అకాడమీ నుంచి బందోబస్తుకు వచ్చిన మహిళా పోలీసులు

నల్లగొండ టూటౌన్: నవరాత్రులు పూర్తి చేసుకున్న బొజ్జ గణపయ్యల విగ్రహాల నిమజ్జనానికి మున్సిపల్ యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. వినాయక చవితి రోజు నీలగిరి పట్టణంలో 800కు పైగానే విగ్రహాలను పెట్టారు. ఇప్పటికే కొన్ని కాల నీల్లోని చిన్న విగ్రహాలను నిమజ్జనం చేశారు. 9 రోజులు పూర్తి చేసుకున్న గణపతి విగ్రహాలు దాదాపు 720 ఉన్నట్లు అధికారుల లెక్కల్లో తేలింది. గణపతి విగ్రహాలను నిమజ్జనం చేయడానికి నల గొండ పానగల్ బైపాస్ సమీపంలోని వల్లభరావు చెరువు వద్ద, హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 14వ మైలు ఎడమ కాల్వ వద్ద ఏర్పాట్లు చేశారు. 9 ఫీట్ల లోపు విగ్రహాలను వల్లభరావు చెరువు వద్ద నిమజ్జనం చేయడానికి మున్సిపల్ యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. రెండుచోట్ల ఎలాంటి అవాంత రాలు ఎదురు కాకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. అర్ధరాత్రి దాటే వరకు నిమజ్జనం చేయనున్నందున 350 ఎల్ఈడీ ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేశారు. విగ్ర హాలను వాహనాల నుంచి తీసి నిమజ్జనం చేసేం దుకు 4 క్రేన్లను అందుబాటులో ఉంచారు. 14వ మైలు వద్ద రెండు పెద్ద క్రేన్‌లను ఏర్పాటు చేశారు.

వాహనాల్లోకి ఎక్కించేందుకు నాలుగు క్రేన్‌లు..

నల్లగొండ పట్టణంలో ఏర్పాటు చేసిన పెద్ద విగ్ర హాలను వాహనాల్లోకి ఎక్కించేందుకు భారీ క్రేన్ లను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అందుబాటులో ఉంచారు. వన్‌టౌన్ పరిధిలో రెండు, టూటౌన్ పరిధిలో మరో రెండు చొప్పున నాలుగు క్రేన్లు అం దుబాటులో ఉంటాయి. పట్టణంలో ఆయా కాల నీలు, ప్రధాన రోడ్లపై గుంతలను పూడ్చారు. శోభాయాత్ర సందర్భంగా పట్టణంలో ఆరు చోట్ల తాగు నీటి కేంద్రాలను ఏర్పాటు చేశారు. అదే విధంగా రాత్రిపూట పట్టణం అందంగా కనిపించే లా వాటర్ ఫాల్స్ ఏర్పాటు చేశారు. అన్ని లైట్లు వెలిగేలా మరమ్మతులు చేయించారు.

ఒకటో నంబర్ విగ్రహం నుంచి శోభాయాత్ర..

గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నీలగిరి పట్టణం లో శోభాయాత్ర నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. నీలగిరిలోని పాతబస్తీ హనుమాన్‌నగర్ 1వ విగ్రహం వద్ద సోమవారం ఉదయం 9 గం టలకు పూజ చేసిన అనంతరం శోభాయాత్రను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ సి.నారాయ ణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డిలు ప్రారంభించనున్నారు. ఒకటో నంబర్ విగ్రహం నుంచి మొదలయ్యే శోభాయాత్ర కుమ్మరివాడ మీదుగా పాతబస్తీ చౌరస్తా.. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ నుంచి పెద్ద గడియారం సెంటర్‌కు చేరుకోనుంది. ఇక్కడ పట్టణంలోని అన్ని విగ్రహాలు రాత్రి 7 గం టల వరకు చేరుకుంటాయి. ఇక్కడి నుంచి 9 ఫీట్ల లోపు విగ్రహాలు వల్లభరావు చెరువు వద్దకు, 9 ఫీట్లు పైబడిన విగ్రహాలను హాలియ సమీపంలోని 14వ మైలు సాగర్ ఎడమ కాల్వలో నిమజ్జనం చేయనున్నారు.

ఏర్పాట్లు పూర్తి చేశాం



నవరాత్రులు పూర్తి చేసు కున్న గణపతి విగ్ర హాలను నిమజ్జనం చేయ డానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. నీలగిరి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో లైట్లు క్రేన్‌లు, తాగు నీటి వసతులు ఏర్పాటు చేశాం. వినాయక నిమజ్జన పనుల్లో వంద మంది మున్సిపల్ సిబ్బంది, 50 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు.

–బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్

బీజేపీని బలోపేతం చేయాలి



చిట్యాల: సభ్యత్వాలు అందజేస్తున్న నాయకులు

చిట్యాల: గ్రామస్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలని బీజేపీ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్ పజ్జూరి వెంకట్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకన్న కోరారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో శ్రీరామలింగేశ్వర స్వామి శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ ఉయ్యాల లింగస్వామి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమా న్ని వారు ప్రారంభించారు. అనంతరం మాట్లా డుతూ సభ్యత్వ నమోదులో నల్లగొండ జిల్లాలో చిట్యాల మండలాన్ని మొదటి స్థానంలో నిలపా లన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహగౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కొరబోయిన లిం గస్వామి, సభ్యత్వ నమోదు ప్రముఖ్ కంబాలపల్లి సతీష్, పీకే వెంకన్న, పెద్దగోని అంజన్న పున్న విష్ణు, పొలిమేర నర్సింహ, నరేంద్రచారి పాల్గొన్నారు.

పందుల సత్యంకు సన్మానం

చండూరు : బీజేపీ సభ్యత్వ నమోదులో చండూరు మున్సిపాలిటీని 2024 సంవత్సరంలో మొదటి స్థానంలో నిలిపినందుకు బీజేపీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్‌ను బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జ్ కర్ణా టక ఎమ్మెల్యే అభయ్ పాటిల్ ఆదివారం హైద రాబాద్‌లో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, జిల్లా సభ్యత్వ ప్రముఖ్ విద్యా సాగర్‌రెడ్డి, పోతెపాక సాంబయ్య, అసెంబ్లీ కో కన్వీనర్ కాశాల జనార్దన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు పాల్గొన్నారు.

బీజేపీ అభివృద్ధికి కార్యకర్తలు కృషి చేయాలి

మర్రిగూడ: మండలంలో బీజేపీ అభివృద్ధికి కార్యక ర్తలు కృషి చేయాలని బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర నాయకుడు యాస అమరేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మర్రిగూడ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు పాత్లావత్ రాజేందర్‌నాయక్ అధ్యక్షతన పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి బూత్‌లో కార్యకర్తలు 200 సభ్య త్వాలు నమోదు చేయాలన్నారు. రానున్న పం చాయతీ ఎన్నికల్లో గ్రామాల్లో కాషాయ జెండా ఎగిరేలా కృషి చేయాలన్నారు. బోయపల్లి రాజుగౌడ్, పందుల రాములుగౌడ్, వేనేపల్లి శ్రీనివాస్‌రావు, పగిళ్ల లింగస్వామి, రమేష్, శోభన్ బాబు, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు

నార్కట్‌పల్లి : బీజేపీ సభ్యత్వ లక్ష్యాన్ని పూర్తి చేయా లని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరెల్లి చంద్రశే ఖర్ అన్నారు. ఆదివారం నార్కట్‌పల్లి మండల కేం ద్రంలో మండల బీజేపీ అధ్యక్షుడు కొరివి శంకర్ అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు ప్రారంభ సమావేశలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల వెంకన్న, వెంకట్‌రెడ్డి, గణే శ్, మల్లెబోయిన రమేష్, సత్తయ్య, రామలిం గయ్య, ఉపేందర్, లింగస్వామి, సతీష్, రమేష్, శివ శంకర్, శివ తదితరులున్నారు.

క్లుప్తంగా

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

చిట్యాల: రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారి కంగా నిర్వహించాలని చిట్యాల మండల బీజే వైఎం అధ్యక్షుడు చెన్నోజు సాయికిరణ్‌చారి డిమాండ్ చేశారు. చిట్యాల మండలం సుంకన పల్లి గ్రామంలో ఆదివారం జరిగిన బీజేవైఎం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బల్గూరి వెంకటేష్‌గౌడ్, బుంగ రాజేందర్, ఆవుల సత్యనారాయణ, ఆవుల మహేష్, ఆవుల స్వామిగిరి, ఆవుల సురేష్ పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్, నల్లగొండ టూటౌన్ : కోఠి ఉమెన్స్ కళాశాలకు చాకలి ఐలమ్మ పేరు పెట్టడం, ఆమె మనవరాలు శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమిస్తామని చెప్ప డంపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫ్లెక్సీకి రజక సంక్షేమ సంఘం, రజక భవన్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పాలాభిషేకం నిర్వహించారు. ఆమంచి అంజయ్య, నాగిళ్ల మురళి, చిక్కుల్ల రాములు, అక్కెనపల్లి లక్ష్మయ్య, చిలకరాజు వెంకన్న, చిలకరాజు యాదగిరి, సట్టు యాద గిరి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

నర్సింహాచారికి సత్కారం

నార్కట్‌పల్లి : మండలంలోని జువ్విగూడెం శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయ పురోహితుడు అందోజు నర్సింహాచారిని తెలుగు వెలుగు సాహిత్య వేదిక గౌరవ అధ్యక్షుడు అద్దంకి కృష్ణ మాచారి ఆధ్వర్యంలో ఆదివారం జువ్విగూడెం లో నంది పురస్కారంతో ఘనంగా సత్కరిం చారు. పురోహితుడిగా, గాయకుడిగా రాణించ డంతో తనకు అవార్డు అందజేసినట్లు నర్సిం హాచారి తెలిపారు. కార్యక్రమంలో కూరెళ్ల నర్సింహాచారి, నార్కట్‌పల్లి స్వర్ణకారుల సం ఘం మండల అధ్యక్షుడు అందోజు మహేందర్ చారి తదితరులున్నారు.

ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

మునుగోడు: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం గా సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు కట్ట లింగస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని పలు ప్రైవేటు పాఠశాలలను సందర్శించి సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిచడం పట్ల ఆయా పాఠశా లల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రేమ్‌సాగర్, శివ, పగిళ్ల మధు, వంశీ, భిక్షం తదితరులు ఉన్నారు.

సీపీఎం బలోపేతానికి పాటుపడాలి

శాలిగౌరారం: సీపీఎం బలోపేతానికి పార్టీకి చెందిన ప్రతీ ఒక్కరూ నిరంతరం పాటుపడా లని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాళ ప్రమీల అన్నారు. శాలిగౌరారం మం డల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం కల్లూరి లింగయ్య అధ్యక్షతన జరిగిన పార్టీ మండల మహాసభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సం దర్భంగా పార్టీ జెండాను సీనియర్ నాయకుడు డెంకెల లింగయ్య ఎగురవేశారు. మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, మక్క బుచ్చిరాములు, గుండ్లపల్లి వెంకన్న, బల్లెం ముత్తయ్య, వెంకన్న, లక్ష్మయ్య, సైదులు, అం జయ్య, బిక్షం, మేరమ్మ, అవనిజ, రేణుక, శంక రమ్మ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ శివరాంరెడ్డి

రామగిరి(నల్లగొండ): మిలాద్ ఉన్ నబీ వేడుక ల్లో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని గడి యారం సెంటర్‌లో మిలాద్ కమిటీ ఆధ్వర్యం లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ డీఎస్పీ కె. శివరాంరెడ్డి హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినం దనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల గొం డ పట్టణ వన్ టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ సురేష్, సీపీఎం నాయకుడు ఎండీ హాశం, బీఆర్ఎస్ మైనార్టీ లీడర్ ఎస్‌డీ జాఫర్, మిలాద్ కమిటీ ప్రెసిడెంట్ ఎండీ మసిఉద్దీన్, మిలాద్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ హబీబ్ మొహ మ్మద్, సెక్రటరీ ఎండీ హబీబ్ ఉద్దీన, ఎండీ అహ్మద్, ఫసియుద్దీన్, అహ్మద్ ఇమ్రాన్, షేక్ అహ్మద్, సమియుద్దీన్, రమేష్, జయబాబు, తబ్రేజ్, జునేత్, శ్రీకాంత్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వామపక్ష ఉద్యమాలకు దిక్సూచి ఏచూరి



మర్రిగూడ : మాట్లాడుతున్న యాదయ్య

చండూరు (గట్టుప్పల్) : వామపక్ష ఉద్యమాలకు సీతారాం ఏచూరి ఒక దిక్సూచి లాంటివారని సీపీ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం అంతంపేట గ్రామంలో సీపీ ఎం జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంత పేట గ్రామంలోని మల్లప్పనగర్‌లో శాఖ మహాసభ లకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీపీఎం గట్టుప్పల్ మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, మండల కమిటీ సభ్యులు కకునూరి నాగే ష్, సైదులు, దాసరి శ్రీశైలం, గూడెపు మల్లేశం, ముసుకు బుచ్చిరెడ్డి, చంద్రయ్య, పల్లపు శ్రీను, అం తంపేట గ్రామ శాఖ నూతన కార్యదర్శి రాచమల్ల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మర్రిగూడ మండల కేంద్రంలో సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి నివాళులర్పించారు.నీలకంఠం రాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యద ర్శి ఏర్పుల యాదయ్య, నాయకులు కొట్టం యాదయ్య, మైల సత్తయ్య, చెల్లం ముత్యాలు, గిరి, విష్ణు, శిరసనవాడ ఎల్లయ్య, ఏర్పుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాలను స్థానికంగానే నిమజ్జనం చేయాలి

మునుగోడు: గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామాల్లో నెలకొల్పిన వినాయ విగ్రహాలను స్థానికంగా ఉన్న చెరువులు, కుంటల్లోనే నిమజ్జనం చేయాలని, దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడవద్దని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉత్సవ కమిటీ నిర్వాహకులకు సూచించారు. ఆదివారం మునుగోడులోని తన క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలతో మాట్లా డారు. విగ్రహాలను శ్రీశైలం, నాగార్జునసాగర్, భద్రాచలం తదితర ప్రాంతాలకు లారీల్లో తీసుకెళ్లి ప్రమాదాలకు గురైతే వారిపై ఆధారపడిన కుటుం బాలు వీధిన పడతాయన్నారు. అదేవిధంగా వచ్చే ఏడాది నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మట్టి వినాయక విగ్రహాలను నెలకొల్పేవిధంగా చొరవ చూపాలని, అందుకు అవసరమైన విగ్ర హాలను తానే తయారు చేయించి ఉచితంగా అంద జేస్తానన్నారు. పోలీసులు వినాయక నిమజ్జనం విష యంలో కఠిన చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థి తిల్లో లారీల్లో, ఇతర వాహనాల్లో దూర ప్రాం తాలకు వెళ్లకుండా అడ్డుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ జాజుల అంజయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, పాల్వాయి జితేందర్ రెడ్డి, మేకల ప్రమోద్ రెడ్డి, పాల్వాయి చెన్నారెడ్డి, ఎండీ అన్వర్, వెంకన్న, బీసం విజయ్, సంగిలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాటం చేసిన ఘనత కమ్యూనిస్టులదే



చండూరు : నివాళులర్పిస్తున్న నాయకులు

చండూరు : ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను అందించేందుకు తెలంగాణ సాయుధ పోరాటం చేసిన ఘనత కమ్యూనిస్టులదేనని సీపీఐ రాష్ట్ర నాయకుడు ఉజ్జిని రత్నాకర్‌రావు, జిల్లా కార్యదర్శి నెల్లికట్టి సత్యం అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సీపీఐ చం డూరు మండల సమితి ఆధ్వర్యంలో లక్కినేనిగూ డెంలో కారింగ్ రాములు స్మారక స్తూపం, కస్తాల గ్రామంలో మెండు రామచంద్రారెడ్డి, బొమ్మర బోయిన మారయ్య స్మారక స్తూపాలకు ఘనంగా నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు నలప రాజు రామలింగయ్య, మండల కార్యదర్శి నలప రాజు సతీష్ కుమార్ ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు చల్లం పాండురంగారావు, మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య, బొడ్డు వెంకటే శ్వర్లు, మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుల కుటుంబాలకు ఆర్థిక చేయూత



శాలిగౌరారం : ఎఫ్‌డీ బాండ్, నగదు అందజేస్తున్న స్నేహితులు

శాలిగౌరారం: ఇటీవల గుండెపోటుతో మృతిచెం దిన శాలిగౌరారం మండలంలోని వల్లాల గ్రామా నికి చెందిన ఆర్టీసీ కండక్టర్ వైద్యుల ప్రకాశ్ కుటుం బానికి స్నేహితులు ఆర్థిక చేయూత అందించారు. నకిరేకల్‌లోని ఏపీఎం కళాశాలకు చెందిన ఎస్సెస్సీ 1988–89 బ్యాచ్, ఇంటర్ 1989–91 బ్యాచ్ స్నేహి తులు ఆదివారం ప్రకాశ్ కుటుంబాన్ని పరామర్శిం చి ప్రకాశ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏపీఎం ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.లక్ష పోస్టాఫీసు ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌తో పాటూ రూ.55 వేలు నగదు అందజేశారు. కార్యక్రమంలో కొండ శ్రీను, షేక్ అయాజ్ అహ్మద్, షేక్ అజాజ్ అహ్మద్, రవికు మార్, శ్రీను, రామకృష్ణ, బ్రహ్మదేవర రమేశ్, వెంక టరమణ, కందాళ సమరంరెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు షేక్ ఇంతియాజ్, మాదగోని కవితరామలింగయ్య పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000–01 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పగిడోజు సైదాచారి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతు న్నాడు. అతడి వైద్య ఖర్చుల కోసం సైదాచారి కుటుంబ సభ్యులకు స్నేహితులు ఆదివారం రూ. 60 వేలు అందజేశారు. ఆర్థికసాయం అందించిన వారిలో మీసం నాగరాజు, కొత్త దుర్గయ్య, నర్రా శ్రవణ్‌కుమార్, వెంకన్న, సత్యనారాయణ, రాఘ వేంద్రరెడ్డి తదితరులున్నారు.

నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు చేశాం



బహుమతులు అందజేస్తున్న ఆర్డీఓ, ఉత్సవ కమిటీ సభ్యులు

రామగిరి (నల్లగొండ): గణేశ్ నిమజ్జనం ప్రశాంతం గా జరిగేలా నల్లగొండ నగర గణేశ్ ఉత్సవ సమితి సహకారంతో ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేశామని నల్లగొండ ఆర్డీఓ రవి అన్నారు. నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. గణేశ్ నవరాత్రుల సందర్భంగా సామూహిక పూజలు, మట్టి గణపతి, మండపం అలంకరణ, గోపూజ, భగవద్గీత, హనుమాన్ చాలీసా, అన్నమా చార్య కీర్తనలు, కోలాటాలు, వంటి ఆధ్యాత్మిక కార్య క్రమాలు నిర్వహించిన వారికి ఆదివారం ఆయన బహుమతులు అందజేసి మాట్లాడారు. గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కర్నాటి విజయ్‌కుమార్, కట్ట సూర్యసంపత్, అభిలాష్, నన్నూరి రాంరెడ్డి, డాక్టర్ ఓరుగంటి శ్రీనివాస్, మామిడి శ్రవణ్, పోలా జనార్దన్, నాగేంద్రచారి పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం



ప్రతిభ పురస్కారాలతో విద్యార్థులు

నల్లగొండ టౌన్: చదువులో రాణిస్తున్న పద్మశాలి విద్యార్థులకు ఎస్ఆర్ఆర్ వెంకటపతి ట్రస్ట్ ఆధ్వ ర్యంలో నగదు బహుమతులు అందజేయడం అభి నందనీయమని కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మెడికల్ అసోసియేషన్ వెంకటపతి భవన్‌లో నిర్వహించిన ట్రస్టు వార్షికోత్సవ కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. అనంతరం 12 మంది పద్మశాలి విద్యార్థు లకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున నగదు బహుమతులు అందజేశారు. ట్రస్ట్ చైర్మన్, వ్యవస్థా పకుడు ఎస్.వెంకటపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పోశం రఘుపతి, చిలివేరు చం ద్రయ్య, మిరియాల యాదగిరి, సోమయ్య, దుడుకు లక్ష్మీనారాయణ, సిరిప్రోలు రాధాకృష్ణ, నగే ష్, లక్ష్మి, అనురాధ, తిరందాస్ సంతోష్ కుమార్, భిక్షమయ్య, వలకీర్తి శ్రీనివాస్, కర్నాటి మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

నీలగిరి రోడ్లపై గుంతలు పూడ్చివేత



మైసయ్య విగ్రహం వద్ద పూడ్చిన గుంత



ప్రకాశం బజార్‌లో ..

నల్లగొండ టౌన్ : పట్టణంలో ఏడాది కాలంగా ప్రధాన రోడ్లతోపాటు పలు వార్డుల్లోని లింక్ రోడ్ల లో గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు రోడ్లపై ఉన్న గుంతలను చూసీచూడనట్లు వ్యవహరించా రు. ప్రజలు ఎన్నిమార్లు మొరపెట్టుకున్న పట్టించు కోలేదు. ఎట్టకేలకు గణపతి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని గుంతలకు మోక్షం లభించింది. సోమ వారం గణనాథుల నిమజ్జనం ఉండడంతో అధికార యంత్రాంగం నల్లగొండ పట్టణంలోని ప్రధాన రహ దారులతోపాటు పలు కాలనీల్లోని లింక్‌రోడ్లపై ఉన్న గుంతలను యుద్ధప్రాతిపదికన పూడ్చివేశారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

వేములపల్లి (మాడుగులపల్లి): విద్యుదాఘాతంతో పాడి గేదె మృతిచెందిన ఘటన మాడుగులపల్లి మండలంలోని కొత్తగూడెం గ్రామంలో చోటు చేసు కుంది. బాధిత రైతు కొండ ఎల్లయ్య తెలిపిన వివ రాల ప్రకారం రోజుమాదిరిగా గేదె చెరువు సమీపం లో మేస్తుండగా విద్యుత్ మోటార్ల తీగలు గేదెకు తగ లడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృ తి చెందింది. ఆ గేదె విలువ సుమారు రూ.70వేలు ఉంటుందని తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెం దిన తనకు ప్రభుత్వం తగిన ఆర్థిక సాయం అందిం చి ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నారు.

గణనాథుడి మండపాల వద్ద పూజలు.. అన్నదానాలు



నల్లగొండలోని 48వ వార్డులో అన్నదానం ప్రారంభిస్తున్న చాడ కిషన్‌రెడ్డి



నల్లగొండ టూటౌన్: అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి



కేతేపల్లి: బొప్పారంలో..



నాంపల్లిలో..



మునుగోడు: చొల్లేడు గ్రామంలో..



నల్లగొండ పట్టణంలోని శ్రీనివాసనగర్ కాలనీలో..



నల్లగొండ పట్టణంలోని పాత బస్తి అక్కచెల్మలో..



నార్కట్‌పల్లి మండల కేంద్రంలో..



చండూరు : అన్నదానం చేస్తున్న నాయకులు



తిప్పర్తి : పూజలు చేస్తున్న తండు సైదులుగౌడ్



నల్లగొండ టూటౌన్ : కూరోళ్ల బావి వద్ద భక్తులకు అన్నదానం



నల్లగొండలో గణేశ్ ఉత్సవాల్లో పాల్గొన్న రాజస్తాన్ యువతులు